రోడ్డు ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు ఇవ్వండి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరిన కోమటిరెడ్డి

రూ.1,227 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి

ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు అనుమతులు కోరిన మంత్రి

తెలంగాణ ప్రతిపాదనలపై గడ్కరీ సానుకూల స్పందన



హైదరాబాద్, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): తెలంగాణలో కీలక రహదారి, మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు, నిధులను త్వరగా మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. గుజరాత్‌లోని ఎక్తానగర్‌లో జరుగుతున్న చింతన్ శివిర్ – 2026 సందర్భంగా సోమవారం గడ్కరీతో భేటీ అయిన ఆయన తెలంగాణకు సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కోమటిరెడ్డి వివరించారు. 2026 – 27 సీఆర్ఐఎఫ్ కింద 511.68 కి.మీ. మేర 33 రహదారి అభివృద్ధి పనులకు రూ.1,227.75 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీనగర్ – హయత్‌నగర్ మధ్య 6 కి.మీ. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను 2026 – 27 వార్షిక ప్రణాళికలో చేర్చి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్వతమాల కింద రూ.1,230 కోట్లతో ప్రతిపాదించిన ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు కూడా అనుమతులు ఇవ్వాలని కోరారు.

ఆర్ఆర్ఆర్‌కు వేగంగా అనుమతులు

సంగారెడ్డి – భువనగిరి – చౌటుప్పల్ మార్గంలోని 161.518 కి.మీ. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదాలను త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి కోరారు. భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని కూడా చేపట్టి హైదరాబాద్‌కు పూర్తి రింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ – విజయవాడ – మచిలీపట్నం ఎన్‌హెచ్ 65ను 6+2 లేన్లుగా విస్తరించే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు హైదరాబాద్ – శ్రీశైలం ఎన్‌హెచ్ 765లో టైగర్ రిజర్వ్ పరిధిలో ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. మరోవైపు హైదరాబాద్ – అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే డీపీఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి కోరారు. దీనిని తెలంగాణ డ్రైపోర్టుతో అనుసంధానించడంతో పారిశ్రామిక, సరకు రవాణా రంగాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. బందర్ పోర్టుకు స్పర్ కనెక్టివిటీని కూడా ప్రతిపాదించారు. సేతు బంధన్ కింద కొత్తగూడెం బైపాస్, సుల్తానాబాద్, పగిడిపల్లి – నడికుడి రైల్వే సెక్షన్‌లో ఆర్ఓబీల నిర్మాణానికి మంజూర్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు కోమటిరెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్, చీఫ్ ఇంజినీర్లు బి.వి.రావు, ధర్మారెడ్డి, వసంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE

Hereby informed to the general public that My clients 1). Katakam VinodhaChary S/o Late. Narayana Chary,2). Swapna Priya Gade W/o Ramu Gade, D/o Katakam VinodhaChary,3). Kalapatapu Sandhya Rani W/o K.Harish,D/o Katakam VinodhaChary, aged about 41 years, Occ: Housewife, R/o H.No. 30-265/21/52,R.K. Housing Colony, Nera Astalakshmi Temple,Dr. A.S. Rao Nagar, Secunderabad, 4). Katakam Alok Chary S/o Katakam VinodhaChary, Aged about 39 years, Occ:Bank Employee(ICICI), Plaintiff No.1,2 &4 are R/o H.No. 8-1-18/45,Kranthi nagar, Kharmanghat, Saroornagar Mandal, Ranga Reddy District, filed a suit for declaration to declare them as a legal heirs of Late.Katakam Shobha Rani W/o Katakam Vinodhachary with OS No.166 OF 2026 pending on the file of Prl.District Judge Ranga Reddy District, At:L.B.Nagar. The said case is posted to 16-10-2026, if anybody has got any objection for the said relief they may appear before the Hon'ble Prl. District court R.R.District on 16-10-2026 at 10:30 am, if no objections are received the matter will be adjudicated by the Hon'ble court.

(This is by order of the Hon'ble court).

N.KRUPANANDAN REDDY
ADVOCATE FOR PLAINTIFFS

ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: అంతస్తు నెం 7, కల్పతరు ఇన్నినియా, ప్లాట్ నెం 22, సబ్ ప్లాట్ నెం 3, సిటిఎస్ నెం. 15/1, భముర్ద గ్రామం, వాక్డేవాడి, శివాజీ నగర్, పూణె సిటీ, మహారాష్ట్ర 411005

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను **ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**, ఇంతకుముందు **ACHFL**గా పిలువబడును, తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తి(లు)లను సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ACHFL, అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) & హామీదారు(లు)ల నుండి ACHFLకు దిగువ తెలిపిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ మరియు చార్జీలతో వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో" అది అలానే ప్రాతిపదికన **10/11/2026 (మంగళవారం) ఉ. 11.30 గం॥ల మధ్య సా. 04.30 గం॥ల మధ్య** అమ్మబడును.

క్ర సం	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం.	స్వాధీనత రకం	13(2) నోటీస్ మొత్తం & తేది	వసూలు చేయవలసిన బకాయిల మొత్తం (సెక్యూర్డ్ రుణం)	రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావత్తు / బిడ్ పెంపు మొత్తం	తేది(లు) & టెండరు(లు) తెరుచు సమయం
1	బొండ్ల రమేష్ (రుణగ్రహీత) ముత్యాలు బొండ్ల (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S175202000004	లాంఛన ప్రాయ	రూ. 1085394 14-మే-2026	రూ.1214695/- ఎన్‌పిఏ తేది 01-05-2026	రూ. 2444232/- రూ. 244423/- రూ. 10000/-	10.11.2026 నుండి ఉ.11.00 నుండి సా.4.00
సెక్యూర్డ్ ఆస్తి వివరం: జి.పి.చౌదరపల్లి, జెడ్.పి. సిద్దిపేట, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గజ్వేల్, రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట – సంగారెడ్డి, టి.ఎస్.పరిధిలో, సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, వర్గల్ రెవెన్యూ గ్రామం, చౌదర్‌పల్లి గ్రామం వద్ద ఆర్‌సిసి పైకప్పుతో కూడిన ప్లింత్ ఏరియా 900 చదరపు అడుగులు, రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 132.00 చదరపు గజాలు, 110.36 చదరపు మీటర్లకు సమానమైన, ఇంటి నంబర్ 2-86 కలిగిన ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: చెల్మిల రాజు ఖాళీ స్థలం, దక్షిణం: సిసి రోడ్డు, ఉత్తరం: బింగి సత్యనారాయణ ఇల్లు.						
2	బానోత్ లలిత (రుణగ్రహీత) బానోత్ రమేష్ (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S144202000149	లాంఛన ప్రాయ	రూ. 955928 21-మే-2026	రూ.1066807/- ఎన్‌పిఏ తేది 11-05-2026	రూ. 1363111/- రూ. 136311/- రూ. 10000/-	10.11.2026 నుండి ఉ.11.00 నుండి సా.4.00
సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఇ.నెం.4-167, అసెస్‌మెంట్ నెం.629, 230.00 చ.గజాల విస్తీర్ణం లేదా 192.31 చ.మీ.లు మీటర్లు, 393.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన, మీత్యా తండా గ్రామపంచాయతీ, చిన్ననాగారం(ఆర్.వి), నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ కార్యాలయం పరిధిలోని ఆస్తి యావత్తు. తూర్పు: మురుగడ్డ వెంకన్న ఖాళీ ప్రదేశం, పడమర: జి.పి.రోడ్డు, దక్షిణం: మురుగడ్డ రందాన్ ఖాళీ ప్రదేశం, ఉత్తరం: మురుగడ్డ వెంకన్న ఖాళీ ప్రదేశం						
3	గుగులోతు శంకర్ (రుణగ్రహీత) గుగులోతు నీల (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S169202000015	లాంఛన ప్రాయ	రూ. 715447 04-జూన్-2026	రూ.766001/- ఎన్‌పిఏ తేది 29-05-2026	రూ. 1581323/- రూ. 158132/- రూ. 10000/-	10.11.2026 నుండి ఉ.11.00 నుండి సా.4.00
సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఇంటి నెం: 3-84/1, ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ ప్లింత్ విస్తీర్ణం 562.00 చదరపు అడుగులు మరియు మొత్తం ఇంటి స్థలం 150.33 చ.అ. గజాలు = 125-69 చ.మీ. గల ఆస్తి. ఇది జామ తండా జి.పి, నైనాల గ్రామం, నెలుకుర్తు మండలం, మహబూబాబాద్ జిల్లాలో కలదు. తూర్పు: జిపి ప్రా రోడ్డు, పడమర: గుగులోతు సుమన్ ఇల్లు, దక్షిణం: గుగులోతు ధామ భూమి, ఉత్తరం: గుగులోతు వీర్ ఇల్లు.						

ఆస్తిని తనిఖీ (ఉదయం 10:00 నుండి సాయంత్రం 6:00 వరకు): 26-10-2026.
బయానా దాఖలుకు చివరి తేదీ (ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 వరకు): 09-11-2026.

నిబంధనలు మరియు షరతులు: పైన పేర్కొన్న వేలానికి సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతులు వెబ్‌సైట్ https://altumcredo.co.in/pdfviewer.php?file=TERMS%20AND%20CONDITIONS%20FOR%20AUCTION.pdf అందుబాటులో కలవు మరియు వీటిని ఈ వేలం ప్రకటనలో భాగంగా పరిగణించాలి.

తేది: 03.10.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

డీజీపీ.. అసలు ఉన్నారా?

మన్నె క్రిశాంక్‌కు ఏదైనా జరిగితే ఆయనదే బాధ్యత

కాంగ్రెస్ గూండాలు బెదిరిస్తున్నా భజన చేయడంలో పోలీసులు బిజీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 5 (తెలుగుప్రభ) : కాంగ్రెస్ గూండాలు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికీ తెలంగాణ పోలీసులు మాత్రం కనీసం వార్డు సభ్యులు కూడా కాని సీఎం సోదరులకు రక్షణ కల్పించడంలో, వారికి భజన చేయడంలో బిజీగా ఉన్నట్లు కనిపిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ డీజీపీ.. మీరు అసలు ఉన్నారా? అంటూ సోమవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తనను తాను సీఎం మద్దతుదారుగా చెప్పుకుంటున్న ఓ వ్యక్తి.. బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను బెదిరిస్తున్నట్టుగా ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కేటీఆర్ స్పందించారు. సీఎం కుటుంబానికి సంబంధించిన అవినీతిని తాము బహిర్గతం చేస్తున్నందుకే ఇదంతా జరుగుతోందని, ఈ వ్యవహారాలన్నింటినీ తాము గుర్తుపెట్టుకుంటామని స్పష్టంచేశారు. క్రిశాంక్‌కు ఏదైనా హాని జరిగితే అందుకు డీజీపీనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీ సైతం రాష్ట్రంలో నెలకొన్న ఈ శాంతిభద్రతల పరిస్థితికి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

జీహెచ్ఎంసీ, డీఎంహెచ్ఓ ఆఫీసుల్లో ఏసీబీ దాడులు

మెహిదీపట్నం సర్కిల్ – 33 టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ అరెస్టు

వ్యక్తికి అనుకూలంగా వ్యవహరించేందుకు రూ.8 లక్షల లంచం డిమాండ్


రంగారెడ్డి డీఎంహెచ్‌వో సహా కార్యాలయంలో ముగ్గురిపై కేసు

సీజ్ చేసిన ఫిజియోథెరపీ కేంద్రం తాళాలు ఇచ్చేందుకు రూ.2 లక్షల లంచం



హైదరాబాద్ సిటీ బ్యూరో/రాజేంద్రనగర్, అక్టోబర్ 5 (తెలుగుప్రభ) : లంచాల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సోమవారం హైదరాబాద్‌లోని రెండు ప్రభుత్వ కార్యాలయాలపై చర్యలు చేపట్టింది. జీహెచ్ఎంసీ మెహిదీపట్నం సర్కిల్ – 33 టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ తులసీరాం సునీత రూ.4 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడగా.. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో స్వర్ణ కుమారి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్, ప్రైవేట్ డ్రైవర్ మద్దూరి కృష్ణయ్యపై లంచం ఆరోపణలతో కేసు నమోదైంది.

అనుకూలంగా పనిచేసేందుకు.. రూ.4 లక్షల స్వీకరణ



టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఓ పనికి అనుకూలంగా వ్యవహరించేందుకు సునీత రూ.8 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. తొలి విడతగా రూ.4 లక్షలు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. ఆమె కార్యాలయంలో తనిఖీలు చేయగా మరో రూ.2.50 లక్షలు లభించినట్లు పేర్కొన్నారు. సునీతను ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచగా.. న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. జీహెచ్ఎంసీలో లంచాలు, అక్రమాలపై వరుసగా ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో తాజా ఏసీబీ దాడి చర్చనీయాంశంగా మారింది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాల్సిన అధికార యంత్రాంగంలోనే లంచాల వ్యవహారాలు వెలుగుచూడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లైసెన్స్ కోసం రూ.2 లక్షలు డిమాండ్

రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఫిజియోథెరపీ కేంద్రం లైసెన్స్ వ్యవహారంలో రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ ఆరోపించింది. అందులో రూ.లక్షను ప్రైవేట్ డ్రైవర్ కృష్ణయ్య స్వీకరించగా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీఎంహెచ్‌వో స్వర్ణకుమారి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సూచనల మేరకు ఈ మొత్తం తీసుకున్నట్లు ఏసీబీ తెలిపింది. డీఎంహెచ్‌వో స్వర్ణకుమారి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్, ప్రైవేట్ డ్రైవర్ మద్దూరి కృష్ణయ్యపై కేసు నమోదు చేశారు. ముగ్గురినీ నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్య శాఖలో ఒకే రోజు వెలుగుచూసిన ఈ రెండు ఘటనలు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (సెక్యూర్డ్ మరియు అన్‌సెక్యూర్డ్ లెండింగ్ బిజినెస్ డివిజన్)
(ముత్తూట్ పప్పచన్ గ్రూప్ కంపెనీ) CIN: U65929KL1997PLCO11518
పరిపాలన కార్యాలయం: 710ఎ & 711ఎ, 7వ అంతస్తు, ఫేజ్-2, స్పెన్సర్ ప్లాజా, మౌంట్ రోడ్డు, అన్నాసాలై, చెన్నై-600002
రిజిస్టర్డ్ ఆఫీస్: ముత్తూట్ సెంటర్, టిసి నెం. 27/3022, పున్నెన్ రోడ్డు, త్రివేండ్రం, కేరళ-695 001

అనుబంధం - IV [రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద **ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (ఎంఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుకొనే సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ దిగువ తెల్పిన రుణగ్రహీత/లు/ గ్యారంటార్/లు కు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులు పూర్తి అయిన పిమ్మట రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనపర్చుకున్నారని** రుణగ్రహీత/లు/ గ్యారంటార్/లు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ- రుణ గ్రహీత/గ్యారంటార్ పేరు	డిమాండ్ నోటీస్ తేది	చెల్లించవలసిన మొత్తం బకాయి (రూ.)	హామీ గల ఆస్తి(లు) / స్థిరాస్తి(లు) వివరణ	స్వాధీనత తేది
1	రుణ ఖాతా నం. MFLTELSECUL 000005349117 కుందారం మౌనిక కుందారం వెంకట్ రెడ్డి	17-07-2026	రూ. 30,71,692.00 (ముప్పై లక్షల డెబ్బై ఒక్క వేల ఆరువందల తొంభై రెండు రూపాయలు మాత్రమే)	తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ మండలం, తుర్కయాంజల్ గ్రామంలో సర్వే నంబర్లు 327, 329, 330 మరియు 331లోని ప్లాట్ నంబర్లు 76 మరియు 77 పై నిర్మాణమైన, (ప్లాట్ నంబర్లు 76 మరియు 77 సర్వే నం. 331 పరిధిలోకి వస్తాయి), 26 చదరపు గజాలు లేదా 21.73 చదరపు మీటర్ల అవిభాజ్య భూమి వాటా (మొత్తం 498 చదరపు గజాల విస్తీర్ణంలో) తో పాటు 900 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ స్థలంతో కలిపి) కలిగిన డోర్ నం. 2-27/పి-76/జి-5, (పిటిఐఎన్ నం. 1200703315), "మహాలక్ష్మి హోమ్స్ III" భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ నం. జి-5 యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం. జి-4, దక్షిణం: ఫ్లాట్ నం.జి-6, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: కారిడార్.	03-10-2026


సదరు ఆస్తితో ఎవ్వరూ ఏవిధంగా వ్యవహరించరాదు ఒకవేళ ఎవరైనా వ్యవహరిస్తే పైన తెల్పిన మొత్తం మరియు ఆపై తదుపరి వడ్డీ కొరకు **ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (ఎంఎఫ్ఎల్)** యొక్క ఛార్జ్‌కి లోబడి ఉండగలదని సాధారణ ప్రజానీకము మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ గ్యారంటార్/లు/ను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఎస్0110-ఎస్‌యుఎల్‌బి-ఉప్పల్ సం/- అధీకృత అధికారి,
తేది: 06.10.2026 ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తరఫున

56 కామన్‌వెల్త్ దేశాల్లో ఆరోగ్యకరమైన దీర్ఘాయుష్షుపై వైద్య సహకారం

లండన్‌లో లాంగివిటీ, రీజెనరేటివ్ మెడిసిన్‌పై అంతర్జాతీయ సదస్సు

అమెరికా, బ్రిటన్, టర్కీ, ఈజిప్ట్ నిపుణుల భాగస్వామ్యం



లండన్, అక్టోబర్ 5 : ఆరోగ్యకరమైన దీర్ఘాయుష్షు, మెరుగైన జీవన నాణ్యత, ఆధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్ (సీఎంఏ), లండన్ ఆధ్వర్యంలో లాంగివిటీ అండ్ రీజనరేటివ్ మెడిసిన్‌పై లండన్‌లోని కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్ సెక్రటేరియట్‌లో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. సీఎంఏ లండన్ చైర్మన్ డాక్టర్ ప్రభు కుమార్ చల్లగాలి, అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ జయలాల్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో అమెరికా, బ్రిటన్, టర్కీ, ఈజిప్ట్ తదితర దేశాల వైద్య నిపుణులు హాజరయ్యారు. లాంగివిటీ మెడిసిన్, రీజెనరేటివ్ మెడిసిన్, ఆరోగ్యకరమైన జీవన విధానాలు, ఆధునిక వైద్య సేవలపై నిపుణులు చర్చించారు. ముఖ్యంగా లివర్ వ్యాధుల నివారణ, చికిత్స, పరిశోధన, లివర్ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. 56 కామన్‌వెల్త్ దేశాల మధ్య వైద్య విజ్ఞాన మార్పిడి, పరిశోధన, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, వనరుల సమీకరణపై చర్చలు జరిగాయి. భవిష్యత్‌లో సంయుక్త వైద్య కార్యక్రమాలు, పరిశోధన, శిక్షణ, ఆరోగ్య సేవల అభివృద్ధి కోసం అంతర్జాతీయ సంస్థలతో పలు అవగాహన ఒప్పందాలు కుదిరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభు కుమార్ చల్లగాలి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన దీర్ఘాయుష్షు అంటే ఎక్కువ కాలం జీవించడం మాత్రమే కాదని, మంచి ఆరోగ్యంతో మెరుగైన జీవన నాణ్యతను అనుభవించడమని అన్నారు. ఆధునిక వైద్య విజ్ఞానం, పరిశోధన, రీజెనరేటివ్ మెడిసిన్, అంతర్జాతీయ సహకారంతో కామన్వెల్త్ దేశాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

ప్రజా ప్రతినిధులు - ప్రజల మధ్య వారధులు పీఆర్వోలు

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే ప్రజా సంబంధాల అధికారుల పాత్ర ఎంతో కీలకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే భవన్‌లో ఎమ్మెల్యేల వద్ద పనిచేస్తున్న పీఆర్వోలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ చామల మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో పీఆర్వోలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమాచార మార్పిడిని మరింత వేగవంతం చేయడంతో పాటు, ప్రజల అవసరాలు, సమస్యలను త్వరితగతిన ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లేలా మెరుగైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ పీఆర్వోలు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. వర్క్‌షాప్‌లో పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, పీఆర్వోలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్
A Government of India Undertaking
Syndicate
మునగనూరు బ్రాంచ్ (13319)
ఇ.నెం.4-33, హయత్‌నగర్ మండలం, మునగనూరు
హయత్ నగర్, తెలంగాణ - 501511
సెల్ +919866610098, 918712691152
మెయిల్ ఐడి: cb13319@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

మా పేరున మీ ద్వారా అమలుపర్చిన సంబంధిత పత్రాల దృష్ట్యా ఈ క్రింది షెడ్యూల్‌లో మరింత స్పష్టంగా తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా సెక్యూర్డ్ చేయబడి ఈ క్రింది తెల్పిన రుణములు / రుణ సదుపాయములు పొందినారు. కాని నిర్ణీత నియమ నిబంధనల ప్రకారం మీ రుణములు విడిపించుకొనుటలో విఫలమైనారు. కావున బ్యాంక్ వారు మీ ఖాతాలు నిరర్థక ఆస్తిగా వర్గీకరించినది. అందువలన సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేసి మొత్తం రుణములు తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు: రుణగ్రహీత: శ్రీ దూలం పురహరి తండ్రి లేట్ దూలం బుచ్చయ్య ఫ్లాట్ నంబర్ 302 ఆరాధ్య హైట్స్ విజయపురి కాలనీ ఫేజ్-2, సాహెబ్‌నగర్ కలన్, హయత్‌నగర్, ఆర్ఆర్ జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500070. **సహ రుణగ్రహీత: శ్రీ. దూలం వాణి** భర్త దూలం పురహరి, ఫ్లాట్ నంబర్ 302, ఆరాధ్య హైట్స్, విజయపురి కాలనీ, ఫేజ్-2, సాహెబ్‌నగర్ కలన్, హయత్‌నగర్, ఆర్ఆర్ జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500070. **రుణగ్రహీత:** శ్రీ దూలం పురహరి తండ్రి లేట్ దూలం బుచ్చయ్య 7-34, కెకె వీధి, భూదాన్, పోచంపల్లి, నల్గొండ, తెలంగాణ-508284. **సహ రుణగ్రహీత:** శ్రీ. దూలం వాణి భర్త దూలం పురహరి, ప్లాట్ నెం 120, గౌతమి నగర్, శివాలయం దేవాలయం దగ్గర, వనస్థలిపురం, హయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500070. **రుణగ్రహీత: శ్రీ దూలం పురహరి** తండ్రి లేట్ దూలం బుచ్చయ్య, ప్లాట్ నెం 120, గౌతమీ నగర్, శివాలయం దేవాలయం దగ్గర, వనస్థలిపురం, హయత్ నగర్ హైదరాబాద్, తెలంగాణ-500070.

రావాల్సిన మొత్తం బకాయిలు: రూ.45,20,000/- (రూ. నలభై ఐదు లక్షల ఇరవై వేలు మాత్రమే) భవిష్యత్ వడ్డీ రేటు, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవి. ఎన్‌పిఏ తేదీ: 26.09.2026. డిమాండ్ నోటీసు తేదీ:27.09.2026.

సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం పరిధి, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ నం. 03, బ్లాక్ నం. 3, వార్డు నం. 5, పరిధిలోని సాహెబ్‌నగర్ కలన్ గ్రామం, విజయపురి కాలనీ ఫేజ్-2 లోని సర్వే నంబర్లు 228 మరియు 229లో గల ప్లాట్ నంబర్ 2 (గతంలో మున్సిపల్ నం. 5-3-588 గల ఇల్లు కూల్చివేయబడింది) పై నిర్మించబడిన, మొత్తం 424 చదరపు గజాలు 354.50 చదరపు మీటర్లకు సమానమైన స్థలంలో, 42.4 చదరపు గజాలు, 35.45 చదరపు మీటర్లకు సమామైన స్థలంలో దామాషా ప్రకారం అవిభాజ్య మరియు నిర్దిష్టపరచని వాటా వరియు హక్కు తో పాటు సూపర్ బిల్ట్-అప్ విస్తీర్ణం 1200 చదరపు అడుగులు (కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్ ప్రాంతం సహా) కలిగిన "ఆరాధ్య హైట్స్" అనే అపార్ట్‌మెంట్ భవనంలోని మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నంబర్ 302 యావత్తు. మరియు యావత్ బిల్డింగ్ **సరిహద్దులు: ఉత్తరం - శ్రీమతి ఎస్. ప్రశాంతికి చెందిన ప్లాట్ నం. 1, దక్షిణం - వి. శ్రీనివాస్ గౌడ్‌కు చెందిన ప్లాట్ నం. 3, తూర్పు - పొరుగువారి ఇల్లు, శ్రీ పున్న గణేష్‌కు చెందినవి ప్లాట్ నం. 5 మరియు 6, పడమర - 29 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం - ఖాళీ స్థలం, దక్షిణం - ఖాళీ స్థలం, తూర్పు - లిఫ్ట్ మరియు కారిడార్, పడమర - ఖాళీ స్థలం. రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ వనస్థలిపురం (డాక్యుమెంట్ నం. 13893/2023), తేదీ: 11/12/2023. సిఇఆర్ఎస్ఎఐ ఐడి: 400075919143.హక్కుదారు పేరు: శ్రీ దూలం పురహరి, తండ్రి లేట్ దూలం బుచ్చయ్య.**

ఒక వేళ మీరు అనగా పైన తెల్పిన వ్యక్తులు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులు లోగా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలు అనుసరించి పైన తెల్పిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులతో చెల్లించుమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకొనెదరు. తదుపరిగా మా ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లోని తెల్పిన ఆస్తులపై ఏవేని లావాదేవీలు జరుపుటకు మిమ్ములను నిషేధించినారు. అంతేకాక సదరు చట్టం మరియు / లేదా ఏదేని అమలులో గల ఇతర చట్టం క్రింద మాకు లభించిన ఇతర హక్కులు భంగం కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది. ఈ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసినదిగా మిమ్ములను కోరడమైనది. బ్రాంచ్ రికార్డులో లభించిన ఆఖరుగా తెల్పిన చిరునామాలకు తిరుగు రశీదుతో కూడి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

తేది : 27-09-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విష ప్రచారం ఆపాలి.. లేకుంటే జాతకం బయటపెడతా

కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 5(తెలుగుప్రభ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నిలిపివేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. 'చిల్లర చేష్టలు మానుకోవాలి. విష ప్రచార సంస్కృతిని ఆపాలి. లేదంటే నీ జాతకం మొత్తం సోషల్ మీడియాలో పెడితే తలెత్తుకుని తిరగలేవు' అంటూ కేటీఆర్‌ను హెచ్చరించారు. సీఎం అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పే ధైర్యం లేకే కేటీఆర్ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని ప్రోత్సహిస్తున్నారని వెంకట్ ఆరోపించారు. సీఎల్పీ మీడియా సెంటర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు మహిళలను కించపరిచేలా, వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఆస్తులకు సంబంధించి తాము ఆధారాలతోనే ప్రశ్నలు లేవనెత్తామని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. మహిళలకు అక్రమ సంబంధాలు అంటగడుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తెలంగాణ సంస్కృతి కాదని వెంకట్ అన్నారు. గత రెండు రోజులుగా సీఎం రేవంత్‌రెడ్డిపై ఫేక్ పోస్టులు, ఆధారాలు లేని ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని వెంకట్ అన్నారు. ఇలాంటి పోస్టులు పెట్టే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం:- మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

వేలం అమ్మకపు ప్రకటన సహిత ఇ-వేలం అమ్మకం ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకుని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) ట్వింకిల్స్ ఫ్యాషన్ స్టోర్, ప్లాట్ నెం 242, హెచ్ నెం 9-50 శివానంద కాలనీ దన్నిగూడ రాంపల్లి హైదరాబాద్ - 500083 తెలంగాణ **మరియు కూడా:** ప్లాట్ నెం 34 భాగం (ఉత్తరం వైపు) 100 చ.గ.లు, సర్వే నెం. 196 భాగం, దయర గ్రామం, కీసర మండలం ఘట్‌కేసర్-5010301, **2.) సోమనూర్ మెర్సీజాబ్ ఎర్నెస్ట్** ప్లాట్ నెం 34 లక్ష్మి నగర్ కాలనీ కీసర ఘట్‌కేసర్-5010301, **3.) సోమనూర్ జాబ్ ఎర్నెస్ట్** ప్లాట్ నెం 34 లక్ష్మి నగర్ కాలనీ కీసర ఘట్‌కేసర్-5010301తెలంగాణ. **రుణ ఖాతా నెం. 58898786, రావలసిన బకాయి మొత్తం: 12-11-2025 నాటికి రూ. 35,97,471.8/-** (ముప్పై ఐదు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఒక రూపాయలు మరియు ఎనిమిది పైసలు మాత్రమే). **తదుపరి వడ్డీ / అనుషంగిక ఖర్చులు / వ్యయాలతో 60 రోజులు లోగా పూర్తిగా చెల్లించవలెను.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: --- లేవు.

స్థిరాస్తి వివరణ: సెక్యూరిటీల షెడ్యూలు-I: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మునిసిపాలిటీ క్రింద (పూర్వపు కీసర గ్రామ పంచాయతీ), దయర గ్రామం వద్ద సర్వే నెం. 196 భాగంలో మొత్తం 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.34 భాగం (ఉత్తరం వైపు) లో గ్రౌండ్‌ఫ్లోర్ లో 748.0 చ.అ.ల కట్టబడి ప్రదేశంతో నిర్మించి సగం పూర్తి అయిన నివాస ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.33, దక్షిణం: ప్లాట్ నెం.34 భాగం (దక్షిణం వైపు), తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.33.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	బయానా ఆఖరి తేది & సమయం
రూ .48,25,540/-	రూ.4,82,554/-	రూ .1,00,000/-	11-11-2026న ఉ. 11 గం॥ల నుండి మ. 12.00ల వరకు	10-11-2026న సా. 06.00 గం॥ల వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

(1)వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www. bankeauctions. com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. 3. ఆసక్తి గల బిడ్డర్లు వేలం కొరకు వ్యక్తిగతంగా హాజరయి మరియు వ్యక్తిగతంగా పాల్గొని అతనంతట / ఆమెనంతట కొరకు అతడు / ఆమె బిడ్డింగ్ ప్రభావితమగునట్లు వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. దీనికి సంబంధించి అధీకృత వ్యక్తిని అనుమతించరు. 4.కాగోరు బిడ్డర్ టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016; వేలం జరిగే ప్రదేశం: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016 వద్ద నుండి పొందవచ్చును. 5.కాగోరు బిడ్డర్ తమ బిడ్డను సీల్డ్ ఎన్వలప్‌లో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్ ఆఫీసర్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన **తేది 10/11/2026న సా. 6.00 గం.**లోగా దాఖలు చేయవలెను. 6. ఆస్తుల తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు ఔత్సాహిక బిడ్డర్లు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ 500016 అధీకృత అధికారి ఎ. నరసింగరావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515) ను సంప్రదించవచ్చును. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది. 7.సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన **11.11.2026న ఉ. 11.00 గం॥లకు** తెరవబడతాయి. వీరిని టెండరు సహిత వేలం అమ్మకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్లోజ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందును. అయినప్పటికీ అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. 8.విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. విజేత బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి విజేత బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. 9. అమ్మకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. 10. విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. 11. విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టీడీఎస్, జీఎస్‌టీ ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. 12. అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/ పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 05-10-2026 సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

స్థిరాస్తుల అమ్మకమునకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం") క్రింద ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఐఐఎఫ్ఎల్-హెచ్ఎఫ్ఎల్) కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నెం. 98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గుర్‌గావ్-122015 (హర్యానా) మరియు **శాఖ కార్యాలయం: 1-2-24/ఎ/1, ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా, అయ్యప్ప టెంపుల్ దగ్గర ప్రగతినగర్, పెద్దపల్లి - 505172, తెలంగాణ** నకు తనఖా ఉంచిన స్థిరాస్తి యొక్క అమ్మకం. ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్ నకు బకాయిలు రాబట్టుకొనుటకు "ఎక్కడ ఉన్నది అక్కడ, ఎలా ఉంటే అలా మరియు ఎటువంటి బాధ్యత" లేని ప్రాతిపదికన దానిని విక్రయించు పాక్కుతో ఈ దిగువ తెల్పిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నెం.లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసులకు అనుగుణంగా ఈ దిగువ తెల్పిన ఆస్తి/లను ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి ("ఎఓ") స్వాధీనపర్చుకున్నారు. అమ్మకం వెబ్‌సైట్ www.iiflonehome.com వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా ఈ దిగువ సంతకందారుచే నిర్వహించబడుతుంది.

రుణగ్రహీత(లు)/ సహ-రుణ గ్రహీత(లు)/ గ్యారంటార్(లు)	డిమాండ్ ప్రకటన తేది మరియు మొత్తం	స్థిరాస్తి/ హామీ గల ఆస్తి యొక్క వివరం	భౌతిక స్వాధీనత తేది	రిజర్వు ధర
శ్రీ తోడేటి శ్రీనివాస్ శ్రీ సాయి కిరణ్ తోడేటి శ్రీమతి తోడేటి లత మేసన్ (ప్రాస్పెక్ట్ నెం. ఐఎల్ 10524263)	10/02/2026, రూ. 902814/- (తొమ్మిది లక్షల రెండు వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)	తెలంగాణ రాష్ట్రం 505152, పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలం, ఇందుర్తి గ్రామంలో 2వ వార్డు. డోర్ నెం. 458/2/1 తో గల యావదాస్తి. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: భూమి ఏరియా, కట్టబడి ప్రదేశం, సూపర్ బిల్టప్ ఏరియా, ఆస్తి ఏరియా: 7072.90, 1372.20, 1372.20.	09/09/2026 04/09/2026 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 1007187.11/- (పది లక్షల ఏడు వేల ఒక వంద ఎనభై ఏడు రూపాయలు మరియు పదకొండు పైసలు మాత్రమే)	రూ. 6338000/- (అరవై మూడు లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) రూ. 633800/- (ఆరు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)

ఆస్తి తనిఖీ తేది	ఇఎండి చివరి తేదీ:	ఇ-వేలం తేదీ / సమయం
13/11/2026న 11:00 గం.ల నుండి 14:00 గం.ల వరకు	16/11/2026న సా.5 గం.ల వరకు	18/11/2026న 11:00 గం.ల నుండి 13:00 గం. వరకు

చెల్లింపు పద్ధతి: ఇఎండి చెల్లింపులు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే చేయవలెను. చెల్లింపులు చేయుటకు https://www.iiflonehome.com దర్శించండి మరియు ఆస్తి / హామీ గల ఆస్తి కొరకు అందుబాటులో గల లింక్ ద్వారా చెల్లించండి. గమనిక: ఒక్కొక్క ఆస్తి / హామీ గల ఆస్తి కొరకు లింక్ చెల్లింపు వేర్వేరుగా ఉంటుంది. బహిరంగ వేలం ప్రకారం కొనుగోలు చేయుటకు మీరు ఉద్దేశించిన ఆస్తి/హామీ గల ఆస్తి యొక్క లింక్ ఉపయోగించుట ద్వారా చెల్లిస్తున్నామని నిర్ధారించుకోండి.
బ్యాలెన్స్ చెల్లింపు కొరకు - https://www.iiflonehome.com > My Bid > Pay Balance Amount లాగాన్ కండి.

షరతులు మరియు నిబంధనలు:

1. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ఆసక్తి గల బిడ్డర్లు తగినంత ముందుగా సర్వీసు ప్రొవైడర్ https://www.iiflonehome.comలో వారి వివరాలను నమోదు చేసుకొనవలసి ఉంటుంది మరియు లాగిన్ అకౌంట్, లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను సృష్టించుకోవలసి ఉంటుంది. ఆసక్తి గల బిడ్డర్లు పాల్గొనుటకు ముందుగా ధరావత్తు చెల్లించి దాఖలు చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు పైన తెల్పిన బ్యాంక్ కార్యాలయం వద్ద కెవైసి మరియు పాన్ కార్డు కాపీలు సహా వారి "టెండరు ఫారం"ను దాఖలు / పంపవలెను.
2. బిడ్డర్లు వారి ఆఫర్లను "బిడ్ పెంపు మొత్తం" కాలం క్రింద సూచించిన మొత్తం యొక్క గుణకాలలో వారి ఆఫర్లను పెంచవచ్చును. ఒకవేళ వేలం యొక్క ముగింపు సమయం యొక్క చివరి 5 నిమిషాలలో బిడ్ చేయబడిన యెడల ముగింపు సమయం తనంత తాను 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
3. విజయవంతమైన బిడ్డర్ బిడ్డు మొత్తం (ఇఎండి సర్దుబాటు చేసిన పిమ్మట) యొక్క 25 శాతాన్ని ఎ.ఓ. చే బిడ్ ధర అంగీకరించబడిన 24 గంటల లోపల జమచేయవలెను మరియు బిడ్ మొత్తం యొక్క మిగిలిన 75 శాతాన్ని హామీ గల రుణదాతచే అమ్మకం యొక్క నిర్ధారణ తేదీ నుండి 15 రోజుల లోపల చెల్లించవలెను. అన్ని డిపాజిట్లు మరియు పేమెంట్లు చెల్లింపులు చెల్లింపు యొక్క నిర్దేశిత పద్ధతిలో ఉండవలెను.
4. కొనుగోలుదారు సెస్, వర్తించు స్టాంపు డ్యూటీ, ఫీజు మరియు ఏదేని ఇతర చట్టబద్ధమైన బకాయిలు లేదా మునిసిపల్ పన్ను, విద్యుత్ చార్జీలు, భూమి మరియు అన్ని ఇతర అనుషంగిక వ్యయాలు, అన్ని పన్నులతో సహా ఛార్జీలు మరియు ఆస్తికి సంబంధించిన జెటిగోయింగ్ రేట్లు వంటి ఇతర బకాయిలను భరించవలసి ఉంటుంది.
5. **కొనుగోలుదారుడు అమ్మకం మొత్తం యొక్క ట్రాన్సాక్షన్ / చెల్లింపు యొక్క టిడిఎస్ అప్లికేషన్‌ను చెల్లించవలెను మరియు ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్‌తో టిడిఎస్ సర్టిఫికెట్‌ను సమర్పించవలెను.**
6. **బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం యొక్క ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుట కొరకు వారి బిడ్డను సమర్పించుటకు ముందు వేలం అమ్మకం మరియు దరఖాస్తు ఫారం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు వెబ్‌సైట్** https://www.iiflonehome.com **మరియు** https://www.iifl.com/home-loans/properties-for-auction **దర్శించవలెను.**
7. **వివరాలు, సహాయం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల బిడ్డర్లు సర్వీసు ప్రొవైడర్ ఇ-మెయిల్ ఐడి** care@iiflonehome.com **సపోర్టు హెల్ప్‌లైన్ నెం.: 1800 2672 499 వద్ద సంప్రదించవచ్చును.**
8. అస్తి వివరాలకు సంబంధించిన ఏదేని విచారణలు, ఆస్తి పరిశీలన మరియు ఆన్‌లైన్ బిడ్డు మొదలైన వాటి కొరకు ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ టోల్ ఫ్రీ నెం. 1800 2672 499 పై సోమవారం నుండి శుక్రవారం వరకు 09.30 గం.ల నుండి 18.00 గం.ల మధ్యన కాల్ చేయవచ్చును లేదా care@iiflonehome.com నకు ఇ-మెయిల్ వ్రాయవచ్చును.
9. 7 రోజుల లోపల భౌతిక స్వాధీనత సమయం వద్ద హామీ గల ఆస్తిలో ఉన్నటువంటి గృహోపకరణాలు తీసుకొనవలసినదిగా పైన తెల్పిన సదరు రుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. లేని యెడల ఎట్టి పరిస్థితిలోనూ ఆస్తి యొక్క ఏదేని నష్టానికి ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్ ఎటువంటి బాధ్యత వహించదు.
10. రుణగ్రహీతలకు ఇంకనూ తెలియజేయనది ఏమనగా పైన తెల్పిన వస్తువులను తీసుకొనుటలో విఫలమైన యెడల చట్టానికి అనుగుణంగా అవి విక్రయించబడును.
11. పైన తెల్పిన నిర్దేశిత సమయంలోపల విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు ఏ స్థాయిలోనైనా చెల్లించుటలో విఫలమైతే యెడల అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇదివరకే చెల్లించిన మొత్తం (ఇఎండితో సహా జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయానికి ఉంచబడుతుంది.
12. ఎటువంటి కారణం చూపకుండానే టెండరు / వేలం యొక్క షరతులు మరియు నిబంధనలు మార్చుటకు లేదా వాయిదా / రద్దు చేయుటకు అన్ని హక్కులు ఎఒకు కలవు. టెండరు / వేలంలో ఏదేని వివాదం విషయంలో ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ యొక్క ఎఒ నిర్ణయమే తుది నిర్ణయం.

SARFAESI చట్టం 2002 లోని రూల్ 8 (6) క్రింద 30 రోజుల చట్టబద్ధ అమ్మకం ప్రకటన

టెండరు / వేలం యొక్క తేదీకి ముందు ఈ రోజు వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయాలతో పాటు పైన తెల్పిన విధంగా మొత్తాన్ని చెల్లించమని రుణగ్రహీతకు తెలియజేయడమైనది. లేని యెడల ఆస్తి వేలం / విక్రయించబడుతుందని మరి మిగులు బకాయిలు ఏమైనా ఉంటే అవి వడ్డీ మరియు ఖర్చులతో పాటు రాబట్టుకోబడుతుంది.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 06-అక్టోబర్-2026 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్